Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

త్రిలింగ శబ్దానుశాసనము

(మండ లక్ష్మీనృసింహాకవి)

DONATION
7928

సంపాదకుడు :

ఆర్. శ్రీహరి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Foundation

Gurukul Kan

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

Forwarded free of cost and with the
compliments of the Department of
Education, Government of India
New Delhi.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మండ లక్ష్మీనృసింహకవి విరచితం

త్రిలింగ శబ్దానుశాసనమ్

(పరిభాషా, సంజ్ఞా, సంధి, శబ్ద, తద్ధిత,
కారక, సమాస, తద్భవ ప్రకరణాలు)

7928

DONATION

पुस्तकालय
पुस्तकालय
गुरुकुल काँगड़ी विश्वविद्यालय

DONATION

సంపాదకుడు :
డా. ఆర్. శ్రీహరి
రీడర్, తెలుగుశాఖ
ఉస్మానియా విశ్వవిద్యాలయం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"TRILINGASABDĀNUSĀSANAM"
BY MANDA LAXMINARASIHMAKAVI–Edited by **Dr. R. SRI HARI,** Reader in Telugu, Osmania University, Hyderabad - 500 007.

ప్రథమముద్రణ : అక్టోబర్ 1988

వెల : రూ. 20/-

For Copies :

1. R. ANANTALAXMI
   16-2-836/F/2, Madhavanagar
   Saidabad, Hyderabad-500 659.

2. ANDHARA SARASWATA PARISHAT
   Tilak Road, Hyderabad.

ముద్రణ :

శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర పవర్ ప్రెస్
హిమాయత్‌నగర్, హైదరాబాద్.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ కృతి

నాకు విద్యాబుద్ధులను

అనుగ్రహించిన

శ్రీ యాదగిరి లక్ష్మీనృసింహస్వామివారి

దివ్యపాదారవిందాలకు

పూజాపుష్పంగా

భక్తితో సమర్పితం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆచార్య అమరేశం రాజేశ్వరశర్మ
ఎమ్.ఏ., యల్.యల్.బి., పిహెచ్.డి.
ఆంధ్రశాఖాధ్యక్షులు,
ఉస్మానియా విశ్వవిద్యాలయం

డా. రవ్వా శ్రీహరిగారు నాకు చిరకాలపరిచితులు. మేమిద్దరము సీతారాం బాగు సంస్కృత కళాశాల పాత విద్యార్థులము. 1959 లో ఆ కళాశాల అల్వాలలో ఉన్నప్పుడు నన్ను విశాఖదత్తుని ముద్రారాక్షసమును గూర్చి ఉపన్యసించవలసినదిగా కోరినారు. ఆనాటి సభకు ఆంధ్ర ధ్వనికారులు శ్రీమాన్ వేదాల తిరువేంగళాచార్యులుగారు అధ్యక్షులు. ఉపన్యాసానంతరం విద్యార్థులతోటి సంభాషణలో నన్నాకర్షించినవారు శ్రీహరిగారు. అప్పుడు శ్రీహరి ఆ కళాశాలలో సంస్కృత వ్యాకరణ శాస్త్రం ప్రధానంగా బి.ఓ.యల్. చదువుతున్న విద్యార్థి. అప్పటినుండి మా పరిచయం క్రమక్రమంగా వృద్ధిపొందుతూ వచ్చింది.

తెలుగు వ్యాకరణంలో కృషి చేస్తున్న కొద్దిమంది పండితుల్లో డా. శ్రీహరిగారొకరు. ఈ రంగంలో కొద్దిమందే ఉండడానికి కారణాలనేకం. అందులో మొట్టమొదటిది అది శాస్త్రం కావడం. అందులోను పాణినీయ వ్యాకరణం క్షుణ్ణంగా తెలిస్తే తప్ప బాల వ్యాకరణాది ముఖ్యాంధ్ర వ్యాకరణ గ్రంథాలు కొరుకుడు పడకపోవడం. ఆంధ్ర శబ్ద చింతామణి, వికృతి వివేకం, అహోబల పండితీయం, అథర్వణుని త్రిలింగ శబ్దానుశాసనం, మంచెళ్ళ వాసుదేవ కవి వైకృత చంద్రిక, మంద లక్ష్మీ నరసింహాచార్యుల ఆంధ్ర కౌముది మొదలయిన పెక్కు తెలుగు వ్యాకరణ గ్రంథాలు సంస్కృతంలో ఉండడం వల్ల సంస్కృత భాషా పాండిత్యం కూడా తెలుగు వ్యాకరణంలో కృషి చేయడానికత్యవసరమౌతున్నది. పైగా తెలుగు వ్యాకరణాల్లో ప్రాచీనమైన వన్నీ ప్రామాణికమయిన ఆంధ్ర మహాకవుల గ్రంథగత ప్రయోగాలు ప్రధానాధారంగా వెలసినవి కావడం వల్ల తెలుగు వ్యాకరణ పరిశ్రమకు వాటిపై అధికారం కూడా అవసరమౌతున్నది. వాల్మీకి ప్రాకృత వ్యాకరణాన్ని ఆంధ్ర

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శబ్ద చింతామణి కర్త మాత్రమే కాక అథర్వణుడు, వాసుదేవుడు, లక్ష్మీనరసింహాచార్యులు మొదలయినవారు అనుసరించారన్న విషయం కూడా దీనికి చేర్చవలసి వున్నది. సరే ఇంత శ్రమపడినా దానికి తగ్గ ప్రోత్సాహకాలేమయినా వున్నవా? అంటే ప్రశ్నార్థకమనే చెప్పవలసి వున్నది. కనుకనే తెలుగు వ్యాకరణంపై సాధికారంగా మాట్లాడగల విద్వాంసులు క్రమక్రమంగా తక్కువ కావడం జరుగుతున్నది.

ఆంధ్రవిశ్వవిద్యాలయంవారి భాషాప్రవీణ పరీక్షకు అహోబల పండితీయం తప్పనిసరిగా చదువవలసిన గ్రంథం. ఇది ఆంధ్ర వ్యాకరణ మహాభాష్యంగా పేరు పొందింది. దీన్ని సాధికారంగా పాఠం చెప్పే పండితులక్కడక్కడ వేళ్ళమీద లెక్కించదగ్గవారుగా వుండేవారు. కొవ్వూరు ఆంధ్ర గీర్వాణవిద్యాపీఠంలో శ్రీ వేదుల రామశాస్త్రిగారు మాకు ఆ పాఠం చెప్పేవారు. వారి పాండిత్యాన్ని గూర్చి నేను పరిచయం చేయవలసిన పనిలేదు. కాని ఒక్క విషయం మాత్రం చెప్పక తప్పదు. అహోబల పండితీయం అచ్చయిన పుస్తకమే అయినా దాన్నిండా అచ్చుతప్పులు కుప్పలుకుప్పలుగా వుండేవి. వాటిని సరిదిద్దుతూ పాఠం చెప్పేవారు రామశాస్త్రిగారు. ఆ దిద్దుబాట్లుకూడా సంవత్సరం సంవత్సరం మారుతూవుండేవి. వారు అహోబలపండితీయానికొక బృహద్వ్యాఖ్యానం కూడా వ్రాసినారు. అయితే అది అచ్చుకాలేదు. ప్రతి వారి కుమారులు సూరిగారి దగ్గర వున్నది. అచ్చుకాదగ్గ పుస్తకం. ఎందుకంటే రామశాస్త్రిగారు సుమారు యాభై సంవత్సరాలు అహోబల పండితీయం విద్యార్థులకు పాఠం చెప్పినవారు. కనుక ఆ కృషి అంతా అందులో నిక్షిప్తమయివున్నది. కనుక ఆ గ్రంథం తప్పకుండా ముద్రితమయి పండితుల కందుబాటులోకి రావలసి వున్నది. ఇట్లాగే అథర్వణాచార్యకృత త్రిలింగశబ్దానుశాసనమనే మరో తెలుగు వ్యాకరణ గ్రంథం కూడా ముద్రితం కావలసివున్నది. దీని ప్రతి మదరాసు ప్రాచ్యలిఖిత పుస్తకభాండాగారంలో వున్నది.

ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగుశాఖ అధ్యక్షులు, మా గురుపాదులు ఆచార్య శ్రీ ఖండవల్లి లక్ష్మీరంజనంగారి నాయకత్వాన ఆంధ్ర మహాభారతం సంశోధిత ప్రతిని సిద్ధం చేసే కార్యక్రమాన్ని చేపట్టింది. ఆ సందర్భంలో లక్షణ గ్రంథాల్లో వున్న పాఠాలను గూడ సేకరించవలెనని నిర్ణయించబడింది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అప్పుడు అముద్రితంగా వున్న యీ గ్రంథం ఉనికిని తెలియజేసి ప్రతిని సంపాదించవలెనని నేను సూచించగా అంగీకరించి ఆచార్య శ్రీ ఖంపల్లి లక్ష్మీరంజనం గారు మదరాసు ప్రాచ్యలిఖిత పుస్తక భాండాగారం నుండి యీ గ్రంథ ప్రతిని వ్రాయించి తెప్పించినారు. అముద్రితంగా పడివున్న మరో తెలుగు వ్యాకరణం వైకృత చంద్రికను నేనూ, పూజ్యమిత్రులు శ్రీ నల్లాన్ చక్రవర్తుల వెంకటాచార్యుల గారు పరిష్కరించి తెలుగు టీకను కూర్చి యీయగా ఆంధ్ర ప్రదేశ్ ప్రాచ్యలిఖిత పుస్తక భాండాగారం వారు ముద్రించినారు. ఇట్లాంటిదే మరో లక్షణ గ్రంథం తాతంభట్టు కవిచింతామణి. దీని వునికిని గూర్చి కూడా నేను అప్పటి పురాతత్త్వ శాఖ అధ్యక్షులు శ్రీ సీతాపతిగారికి చెప్పగా వారు దాన్ని సంపాదించి శ్రీ రావూరి దొరసామిశర్మగారిచేత పరిష్కరింపజేసి ప్రకటించినారు. అహోబలపండితీయాన్ని పరిష్కరించి తెలుగు వ్యాఖ్యానం కూడా చేర్చి యీయగా మా గురుపాదులు ఆచార్య శ్రీ లక్ష్మీరంజనంగారు దాన్ని ఆంధ్ర రచయితల సంఘం వారిచేత ముద్రణ చేయించినారు. ఇప్పుడు డా॥ శ్రీహరిగారు త్రిలింగ శబ్దానుశాసనాన్ని పరిష్కరించి ముద్రించినారు. ఇందువలన అముద్రితాంధ్ర వ్యాకరణం మరొకటి వెలుగుచూచే అవకాశం కలిగింది. ఇది సంతోష కరమయిన విషయం. ఇట్లాగే అథర్వణుని త్రిలింగ శబ్దానుశాసనం, తంజావూరు సరస్వతీ మహల్లో వున్న శేషసుమతి ఆంధ్రవ్యాకరణం కూడా ముద్రణ భాగ్యం పొందాలని కోరుతున్నాను.

మండ లక్ష్మీనరసింహాచార్యుల వ్యాకరణగ్రంథాలను గూర్చి నా సిద్ధాంత వ్యాసంలో నా అభిప్రాయాలను ఇదివరకే చెప్పినాను. ఇప్పుడు కొత్తగా మరికొన్ని విషయాలను డా॥ శ్రీహరిగారు తమ పీఠికలో చెప్పినారు. విద్వాంసులీ గ్రంథాన్ని పరిశీలించి లక్ష్మీనరసింహాచార్యులకు ఆంధ్ర వ్యాకరణ చరిత్రలో ఈయదగిన స్థానాన్ని నిర్ణయించగలరు. శ్రీహరి గారి కృషి అందుకు తోడ్పడ గలదని ఆశిస్తాను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శుభాకాంక్ష

ఆచార్య నాయని కృష్ణకుమారి
తెలుగుశాఖ
ఉస్మానియా విశ్వవిద్యాలయం

డా. రవ్వా శ్రీహరిగారు సరస్వతీ సంస్థానంలో నిత్యాన్వేషణోద్యోగిగా స్థిరపడ్డవారు. ఆయన దృష్టి ఒక్కొక్కసారి అక్షరదృష్టి. మరొక్కసారి అక్షరాంతర్యశోధనదృష్టి. వ్యాకరణమూ, సాహిత్యమూ, రెండూ రెండు చక్రాలై ఆయనలోని సారస్వతమథనజిజ్ఞాసను రాజమార్గంలో నడిపిస్తున్నందుకు నేను ఎప్పుడూ ఆనందిస్తుంటాను.

మా ఉస్మానియావిశ్వవిద్యాలయంలో ప్రతియేటా అధ్యాపకులకు తృణమో పణమో యిచ్చి వారిలోని పరిశోధనాసక్తిని అక్షరరూపంలో వెలికి లాగే కార్యక్రమం ఒకటుంది. ఆ ప్రణాళికద్వారా లభించిన ప్రోత్సాహమే ఈ గ్రంథం వెలుగు చూడడానికి కారణం.

మా తెలుగుశాఖలో, వెనుక, కీర్తిశేషులు ఖండవల్లి లక్ష్మీరంజనంగారు నిర్వహించిన ఆంధ్రమహాభారతసంశోధిత ప్రతి ముద్రణ సకలాంధ్రలోక ప్రశంసల్ని మూటకట్టుకున్న మహాకార్యం. ఆ సందర్భంలో ఎన్నో తాటాకుప్రతులు, భారతమైనవీ, కానివీ, కూడా సేకరించి కుప్పవేయడం జరిగింది.

ఆ కుప్పలో రత్నంలా మెరిసి ఈ వ్యాకరణపండితుణ్ణి ఆకట్టుకున్న గ్రంథం త్రిలింగ శబ్దానుశాసనం. ముఖపత్రంమీద ఆంధ్రకౌముది అనే మరో పేరు వ్రాయించుకున్న ఈ గ్రంథానికి కర్త శ్రీ మండ లక్ష్మీనరసింహకవి. ఆయన కాలం 19వశతాబ్ది ప్రారంభకాలం.

వ్యాకరణమనగానే, సంస్కృతంలో ఆచార్యత్రయమూ, తెలుగులో పండితద్వయమే తప్ప, మామూలు మనుషులకు మరొక పేరు అనదు. బాల, ప్రౌఢ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వ్యాకరణాలు నాలుకచివళ్ళ అందరికీ మంత్రాక్షరాలుగా అతుక్కుపోయిన పేర్లు. అందులో బాలవ్యాకరణం మరీనీ! 7వ తరగతి విద్యార్థినుండి స్నాతకోత్తరస్థాయి వరకూ, అందులో సూత్రాలు రాహిత్థి, రాపాపీ, వ్యాకరణమంటే అదే అన్నట్లుగా అభేదాధ్యవసాయుఅయిన ఎరుకను కలిగిఉంటారు.

అయితే తొలి, సంస్కృతభాషా రచితమైన, తెలుగువ్యాకరణం ఆంధ్ర శబ్ద చింతామణి మొదలుకొని ఈనాటివరకూ తెలుగుభాషకు వ్యాకరణాలు కుప్ప తిప్పలుగా వస్తూనే ఉన్నాయి. వాటినన్నిటినీ గుదిగూర్చి ప్రతివ్యాకరణంలోనూ తత్కాలపుభాషాలక్షణాలకు ప్రాతినిధ్యం ఉన్నదో లేదో అంచనా వేయవలసిన అవసరం ఇంకా మిగిలే ఉంది.

ప్రస్తుతవ్యాకరణం చూస్తే ఇది చిన్నయ వ్యాకరణానికిమల్లే భారత భాషా వ్యాకరణం మాత్రమే కాదని తెలుస్తోంది. తత్కాలభాషాలక్షణాలకు కూడా సూత్రరచన చేయబడిన వైనం ఇందులో కనిపిస్తుంది. సంపాదకుడు తన 'సమాలోకనం'లో ఈ విషయాన్ని విపులంగా వివరించడం జరిగింది. ఈ 'సమాలోకనం' వ్యాకరణ ప్రియులకు స్ఫూర్తినిచ్చే సమగ్రావలోకనంగా నేను భావిస్తున్నాను.

ఇకమీదట, శ్రీహరి తెలుగులోని సమకాలికలక్షణాలను పొదువుకున్న వ్యాకరణాలను చేపట్టి, తులనాత్మకంగా సంఘటితం చేసిన భాషాధ్యయనాన్ని గ్రంథరూపంలో ఆంధ్రలోకానికి అందిస్తారని ఆశిస్తున్నాను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అభినందన

ఆచార్య ఎమ్. కులశేఖరరావు
తెలుగుశాఖ
ఉస్మానియా విశ్వవిద్యాలయం

డా. రవ్వా శ్రీహరిగారు నాకు చిరకాల మిత్రులు. సంస్కృతాంధ్ర భాషల్లో వ్యాకరణాన్ని అధ్యయనం, అధ్యాపనం చేస్తున్నవారు. మంద లక్ష్మీ నృసింహకవి కృతమైన 'త్రిలింగ శబ్దాను శాసనమ్' అనే గ్రంథాన్ని వారిప్పుడు సంపాదించి ప్రచురించడం సముచితంగా ఉంది.

తెలుగు జీవద్భాష. ఈ విషయాన్ని మన వ్యాకర్తలు గుర్తించిన వారు కాబట్టే కాలానుగుణంగా ఆయా శతాబ్దుల్లో నన్నయ, అథర్వణుడు, కేతన, విన్నకోట పెద్దన్న, చిన్నయసూరి, బహుజనపల్లి సీతారామాచార్యులు మొదలైన మహానుభావులు ఈ భాషకు వ్యాకరణం వ్రాసి కృతార్థులైనారు. ఇటువంటి వ్యాకర్తల్లో చేరిన వారు క్రీ. శ. 19వ శతాబ్దికి చెందిన మంద లక్ష్మీ నృసింహ కవి. ప్రామాణికమైన వ్యాకరణ కర్తల్లో నృసింహ కవిని ఒకడుగా పండితులు గుర్తిస్తారు. మహాభారతాన్ని సంశోధిత ముద్రణం సిద్ధం చేస్తున్న సందర్భంలో ఈ వ్యాకర్త ప్రయోగాలను, సూత్రాలను పరిశీలనలోకి గ్రహించడం జరిగింది.

తెలుగు భాషకు తెలుగులోనే వ్యాకరణ రచన జరగడం ఆపర్యవంతమైన విషయమే. కాని మన భాషకు సంస్కృతంలో వ్యాకరణాలు వెలువడడం సంప్రదాయకంగానే ఉంది. బహుశః పండితుల భాషలో, అధికారుల భాషలో రచనచేయడం మీద దృష్టి ఉన్న రచయితలు ఇటువంటి పని చేసి ఉంటారు. తెలుగు భాషకు ఆంగ్లేయుడైన చార్ల్స్ ఫిలిప్ బ్రౌను ఆంగ్లభాషలో వ్యాకరణం రచించడం కూడా ఇటువంటిదే. ఇదికాక సంస్కృతభాషపట్ల మనవారికి ప్రమాణబుద్ధి ఉండడం చేత కూడా ఆ భాషలో వ్యాకరణాలు వెలువడి ఉండవచ్చు.

ఏ కారణంచేతనో ఈ త్రిలింగశబ్దానుశాసనం ఎక్కువగా ప్రచారం చెందిన గ్రంథం కాదు. అయితే దీని ప్రామాణ్యానికి లోటులేదు. ఇటువంటి మంచి భాషా లక్షణగ్రంథాన్ని డా॥ ఆర్. శ్రీహరిగారు సంపాదించి లోకానికి వెల్లడిచేయడం భాషాపరంగా వారికిగల శ్రద్ధను వ్యక్తంచేస్తుంది. ఈ గ్రంథాన్ని వెలుగులోకి తెచ్చిన డా. శ్రీహరిగారిని అభినందిస్తున్నాను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

Forwarded free of cost and with the compliments of the Department of Education, Government of India New Delhi.

విషయసూచిక

1.	పరిభాషాప్రకరణమ్	...	1-11
2.	సంజ్ఞాప్రకరణమ్	...	12-16
3.	సంధిప్రకరణమ్	...	17-32
4.	శబ్దపరిచ్ఛేదః		
	అజంతాః	...	33-54
	హలంతాః	...	55-61
	సర్వనామాని	...	62-65
5.	తద్ధితప్రకరణమ్	...	66-80
6.	కారకప్రకరణమ్	...	81-91
7.	సమాసప్రకరణమ్	...	92-94
8.	తద్భవప్రకరణమ్	...	95-118

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సమాలోకనం

మదరాసు ప్రభుత్వ ప్రాచ్యలిఖితపుస్తక భాండాగార గ్రంథ పట్టికలో 1223 నెంబరుగల ఈ గ్రంథం 'ఆంధ్రకౌముది' అనే పేరుతో పేర్కొన బడింది. మంద లక్ష్మీనృసింహకవి ఈ వ్యాకరణకర్త. ఈతడు తన వ్యాకరణా నికి 'సారస్వత త్రిలింగ శబ్దానుశాసన'మని నామకరణం చేసినాడు.[1] త్రిలింగ శబ్దానుశాసనమనే పేరే వ్యాప్తి పొందింది. గ్రంథాంతంలోని "ఇతి త్రిలింగ శబ్దానుశాసనం సంపూర్ణతామగమత్'' అన్న వాక్యంలో త్రిలింగశబ్దానుశాసన మనే పేరే కనిపిస్తుంది. అథర్వణకృతంగా 'త్రిలింగ శబ్దానుశాసన'మనే పేరు తోనే మరో వ్యాకరణగ్రంథం మదరాసు ప్రాచ్యలిఖిత పుస్తకభాండాగారంలో ఉన్నది.[2] కాని అదీ, ఇదీ ఒక్కటి కాదు. లక్ష్మీనృసింహ కవి తన వ్యాకర ణంలో ఎక్కడా దీన్ని 'ఆంధ్రకౌముది' అనే పేరుతో వ్యవహరించలేదు. ఐతే ఈతని పేరుతోనే 'ఆంధ్రకౌముది' అనే మరో వ్యాకరణం కూడా ఉన్నది. నృసింహకవి త్రిలింగ శబ్దానుశాసనానికి ఇది లఘురూపమని భావించవచ్చు. ఈ రెండింటి కర్త ఒక్కరే కావడంవల్ల 'త్రిలింగశబ్దానుశాసనా'నికి కూడా ఆంధ్ర కౌముది అనే వ్యవహారం వచ్చి ఉంటుంది.

గ్రంథారంభంలోని అవతారికాశ్లోకాలవల్ల లక్ష్మీనృసింహకవికి సంబం ధించిన వివరాలు కొన్ని తెలియవస్తున్నాయి. ఇతనిది మంద వంశం. తండ్రి వరదయజ్వ. తల్లి నాంచారమ్మ. పితామహుడు వేంకటాచార్యులు. పితామహుని తండ్రి వేంకటాద్రి. ప్రపితామహుడు వేంకటపతిరాయల విద్యాగురువు, మహాకవి రామానుజాచార్యులు. వేగినాడు ఈతని జన్మస్థానం. కాశ్యపగోత్రికుడు. గొప్ప కృష్ణభక్తుడు. మంత్రవేత్త. సహస్రావధాని. అష్టభాషాసరస్వతీ బిరుదాంచితుడు.

1. కరోమి సారస్వతత్రిలింగశబ్దానుశాసనమ్ (అవతారిక 3 శ్లో.)
2. **D 1245**

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లక్ష్మీనకులీ వాగ్దేవతల వరప్రసాదంవల్ల పాండిత్యాన్ని సంపాదించుకున్నవాడు. సరసకవి శేఖరుడు. ఈ వివరాలన్నీ నృసింహకవి స్వయంగా చెప్పుకున్నవి.[1]

అవతారికలో గ్రంథకర్త తన తండ్రితాతల పేర్లను పేర్కొంటూ తన ముత్తాతయైన రామానుజాచార్యులు వేంకటపతి రాయలకు విద్యాగురువని తెలిపినాడు.[2] ఈ వేంకటపతి రాయలు విద్యానగర ప్రభువులలోనివాడైన రెండవ వేంకటపతి (అళియరామరాయల తమ్ముడు)అని భావించినట్లైతే ఆతడు క్రీ.శ. 1542లో రాజ్యానికి రావడంవల్ల రామానుజాచార్యుల కాలం క్రీ॥ శ. 1500 ప్రాంతమనీ, ఆతనికి ఐదవతరంవాడైన మండ లక్ష్మీనృసింహకవి క్రీ. శ. 1600 ప్రాంతానికి చెందినవాడనీ ఆచార్య అమరేశం రాజేశ్వరశర్మగారు అభిప్రాయపడినారు.[3] ఐతే విజయనగర సంస్థానాన్ని పరిపాలించినవారిలో పూసపాటి వంశీయుడైన వేంకటపతిరాజు (1669-1720) కూడా ఉన్నాడు. రామానుజాచార్యులు విద్యాగురుత్వం వహించిన ప్రభువు పూసపాటి వంశీయుడైన వేంకటపతిరాజు అని భావిస్తే రామానుజాచార్యులు క్రీ. శ. 1640 ప్రాంతానికి చెందినవాడని చెప్ప వచ్చు. ఈయనకు ఐదవ తరంవాడైన లక్ష్మీనృసింహకవి సుమారు క్రీ. శ. 1800 ప్రాంతానికిచెందినవాడని భావించడానికి అవకాశం ఉన్నది. లక్ష్మీనృసింహకవి తన వ్యాకరణంలో అన్యదేశాగతమైన పదాన్ని గ్రామ్యపదమని నిర్వచిస్తూ[4] ఉదాహరణలుగా దేఖో, జావు, ఇదరావు మొదలైన ఉర్దూ పదాలతోపాటు యూకమ్ (you come), సిడౌన్ (sit down) అనే ఆంగ్లపదాలనుకూడా పేర్కొన్నాడు మన దేశంలో ఆంగ్లవిద్యాభ్యాసం 18 వ శతాబ్దిలో కాని ప్రారంభం కాలేదు. ఆంగ్లవిద్య బాగా వ్యాప్తమైన తరువాతనేకాని పైన పేర్కొన్న ఆంగ్ల పదాలు వ్యవహారంలోకి వచ్చే వీలు లేదు. అందువల్ల ఈ వ్యాకరణకర్త మండ లక్ష్మీనృసిహకవి 18 వ శతాబ్ది చివరి భాగానికి చెందినవాడని భావించవచ్చు.

---

1. చూ. a) అవతారిక b) నేరదితః కౌ (పుట 39) సూత్రవృత్తి.
2. అవతారిక 7-9 శ్లో.
3. ఆంధ్రవ్యాకరణవికాసము - పుటలు 197-198,
4. అన్యదేశాగతం గ్రామ్యమ్ (పుట 15)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లక్ష్మీనృసింహకవి సంతరించిన 'త్రిలింగశబ్దానుశాసన' స్వరూపాన్ని, అందులోని విశేషాలను పరిశీలిద్దాం.

ఇది తెలుగుభాషకు సంస్కృతంలో రచింపబడ్డ వ్యాకరణ గ్రంథం. ఆంధ్ర శబ్దచింతామణి, వికృతివివేకాలవలె శ్లోకరూపంలోకాక భట్టోజీదీక్షితుని సిద్ధాంతకౌముదివలె సూత్రం,వృత్తి, ఉదాహరణలు-ఇత్యాదిరీతిలో ఈ వ్యాకరణం రచింపబడింది. ఈ వ్యాకర్త గ్రంథారంభంలో కణ్వుడు, శేషుడు, కాత్యాయనుడు, పిష్ణువు, చంద్రుడు, ఇంద్రుడు, సోమచంద్రుడు - ఈ ఏడుగురినీ స్మరించినాడు[1] బార్హస్పత్య, రావణీయ, కాణ్వ, ఆథర్వణవ్యాకరణాలను పరిశీలించి తాను ఈ వ్యాకరణాన్ని రచిస్తున్నట్లుగా తెలుపుకున్నాడు.[2] ఆయా సూత్రాలలో దిగువ పేర్కొన్న ఆరుగురు వ్యాకర్తల మతాలు ఉట్టంకింపబడ్డాయి.

1. సోమచంద్రుడు (పుటలు 11, 21, 24, 37, 45, 50)
2. పుష్పదంతుడు (పుటలు 11, 24, 27, 48, 49)
3. రావణుడు (పుటలు 24, 37, 58, 77, 79)
4. కణ్వుడు (పుటలు 37, 41, 43, 47, 59, 61)
5. భల్లటుడు (పుట 85)
6. కాత్యాయనుడు (పుట 96)

ఈ వ్యాకర్తలు రచించిన తెలుగువ్యాకరణగ్రంథాలు నామమాత్రంగానైనా మనకు తెలియరావడం లేదు.

ఈ వ్యాకరణంలో తెలుగుభాషకు సంబంధించిన దాదాపు అన్ని వ్యాకరణాంశాలు ఈ కింది పరిచ్ఛేదాల్లో వివరింపబడ్డాయి.

1. పరిభాషాప్రకరణం. 2. సంజ్ఞాప్రకరణం. 3. సంధిప్రకరణం. 4. శబ్దపరిచ్ఛేదం (ఇందులో అజంత, హలంత, సర్వనామశబ్దాలకు చెందిన

---

1. అవతారిక 2 శ్లో.
2. అవతారిక 3 శ్లో.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అవాంతరప్రకరణాలు ఉన్నాయి.) 5. తద్ధితప్రకరణం. 6. కారకప్రకరణం. 7. సమాసప్రకరణం. 8. తద్భవ ప్రకరణం 9. దేశ్యక్రియా ప్రకరణం 10. అవ్యయప్రకరణం. 11. తిఙ్ప్రక్రియా ప్రకరణం. 12. కృదంత ప్రకరణం. 13. ధాతుప్రక్రియాప్రకరణం.

ఈ ప్రకరణవిభాగం గ్రంథసమగ్రతకు, సమ్యక్ప్రణాళికకు నిదర్శన మని చెప్పవచ్చు.

ప్రస్తుతగ్రంథంలో మొదటి ఎనిమిదిప్రకరణాలు మాత్రమే చేర్చబడ్డాయి. తక్కిన ప్రకరణాలభాగం రెండోభాగంగా త్వరలోనే వెలువడుతుంది.

ఇక ఆయా ప్రకరణాల్లో ఈ వ్యాకర్త తెలిపిన విశేషాలను పరిశీలిద్దాం.

పరిభాషాప్రకరణం : సాధారణంగా వ్యాకరణగ్రంథాల్లో మొట్టమొదట సంజ్ఞాప్రకరణం, ఆ తరువాత పరిభాషాప్రకరణం ఉంటుంది. కాని ఇందులో మొదట పరిభాషాప్రకరణం, తరువాత సంజ్ఞాప్రకరణం ఉంది. ఆంధ్రశబ్ద చింతామణి మొ॥ తెలుగువ్యాకరణాల్లో వేటిలోనూ లేని పరిభాషాప్రకరణం ఇందులో కనిపిస్తుంది.

i) చింతామణిలోని 'అద్యః క్రియాసు భూతార్థద్యోతినమాద్యగం వినా సర్వః, (సంజ్ఞా 20) అనే సూత్రంలో చనియెన్ మొదలైన క్రియల మధ్యలోనూ, యెమ్మె, యెప్పుడు మొదలైన నామాదుల్లోనూ ఎత్వసహితమైన యకారం (యె) ఉంటుందని, ఈ రెండుచోట్ల తప్ప తక్కినచోట్ల యకారం అత్వసహితంగానే ఉంటుందని చెప్పబడింది. దీన్నిబట్టి చింతామణికర్త యెవడు, యేవి, యెగ్గ, యెప్పుడు మొదలైన శబ్దాలను యకారాదులుగా భావించినాడని తెలుస్తుంది. ఈ పదాలు ద్రుతప్రకృతికాలకంటె పరమైనపుడుమాత్రం అజ్వత్కార్యం వస్తుందని 'సర్వత్రాజ్వత్కార్యం జ్ఞేయం యస్య ద్రుతప్రకృతికేభ్యః' (సంధి 28) అనే కారికలో చెప్పబడింది అంటే ద్రుతప్రకృతికేతరాలకు పరమైనప్పుడు మాత్రం అజ్వత్కార్యం చెప్పబడలేదన్నమాట. అంతేకాక అత్తు, ఇత్తు, ఉత్తులకు ఈ పదాదియకారాలు పరమైనపుడు సంధి ఎలా జరుగుతుందో చింతామణి వివరించ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లేదు. చింతామణి ప్రకారం అతడు యెక్కడ ఇత్యాదిస్థలాల్లో 'సంధిర్నాచో ఽ చ్యనుతః' (చింతామణి - సంధి 1) అనే సూత్రంచేత సంధి వచ్చి 'అతడెక్కడ' ఇత్యాది సంధిరూపాలు ఏర్పడడానికి వీల్లేదు. పరమందు అచ్చు కాక హల్లు (యకారం) ఉన్నందువల్ల. లక్ష్మీనృసింహకవి తన వ్యాకరణంలో ఈ లోపాన్ని తొలగించినాడు. 'యశ్చ' (పరిభాషా 28 సూ.) అనే సూత్రంచే పదానికి పరంగా ఉన్న తత్సమంకాని పదానికి చెందిన యకారానికి లోపం విధింపబడింది. అలాగే 'యః ప్రాణవత్' (పరిభాషా. 31 సూ.) అనే సూత్రంచే నామాదియకారాలకు అచ్కార్యం విధింపబడింది. దీనివల్ల యకారాదిపదాలు పరంగా ఉన్నప్పుడు సంధికార్యానికి ఏవిధమైన ఆటంకం ఉండదు.

ii) తెలుగుపదాల తొలుత వు, వూ, వొ, వోలు ఉండవని బాలవ్యాకర్త నిషేధించినాడు. (సంజ్ఞా. 17) కాని ఈ వ్యాకరణం వు, వూ, వొ, వోలు తొలుత గల పదాలను అంగీకరిస్తూ ఇట్టి పదాలు పరంగా ఉన్నప్పుడు 'తస్యోష్ఠ్యస్య నామ్నో లుక్' (పరిభాషా. 26 సూ.) అనే సూత్రంచే వీటి వకారానికి లోపం చెప్పి సంధికార్యాన్ని సుగమంచేసింది. వస్యోష్ఠ్యప్రాణే (పరిభాషా. 32) అనే సూత్రంచే నామాదివకారానికి ఓష్ఠ్యాచ్చు పరంగా ఉన్నప్పుడు అజ్వత్కార్యం కూడా విధింపబడింది. ఈ విధంగా ఎకారసహితనామాదియకారాన్ని, ఓష్ఠ్యాచ్సహితనామాదివకారాన్ని అంగీకరించడం, వాటి ప్రయోగంలో సంధికార్యాన్ని సుగమంచేయడం విశేషంగా భావించవచ్చు. 'వు' వర్ణం ఆదిలో ఉన్న పదానికి ఈ వ్యాకర్త జైమినిరామాయణంలోని ఈ కింది ప్రయోగాన్ని ఉదాహరణంగా చూపినాడు.

"వువిదయొకర్తు మేనఁదొడవుల్దగిలించె ముదంబు మీఱఁగా"

'వు' యత్యక్షరంగా ప్రయుక్తం కావడంవల్ల ఈ ప్రయోగం నిర్ధారకం. వు,వూ,వొ,వోలు ఆదిలో ఉన్న పదాలు గౌరన, తిమ్మనకావ్యాల్లో కనిపిస్తాయి.

వొక్కని డించి వోవుటయు భీతిల్లి (నవనాథచరిత్ర)

వుండంగఁదగిన తావులను విశ్వాసు (,,)

వుడిపి కోలూని వోవుచునుండి (ద్విపదభారతం)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వోజమై జరయు చావును దేవుల్లేని (ద్విపదభారతం)

ఈ ప్రయోగాలన్నీ నిర్ధారకాలు.

సంజ్ఞా ప్రకరణం :- ఆంధ్రశబ్ద చింతామణి, వికృతి వివేకం, బాల వ్యాకరణం మొదలైన వ్యాకరణాల్లో కనబడని కొన్ని కొత్తసంజ్ఞలు ఈ వ్యాకరణంలో గ్రహింపబడ్డాయి. అవి శు (శత్రర్థకం), ది (దీర్ఘం), ద్వి (ద్విత్వం), హ్ర (హ్రస్వం), ప్ర (ప్రాసం), గు-గ (గురువు) మొదలైనవి. ఈ సంజ్ఞల్లో కొన్ని వైకృత చంద్రికలో కూడా కనిపిస్తాయి. ఇవి ప్రాకృత వ్యాకరణాల నుండి గ్రహింపబడ్డ సంజ్ఞలు.

ఈ వ్యాకరణంలో కొన్ని సంజ్ఞలకు కొత్త నిర్వచనాలు కనిపిస్తున్నాయి, 'దేశ్యం' అన్న పదాన్ని చిన్నయసూరి 'త్రిలింగ వ్యవహార సిద్ధమైన భాష' (సంజ్ఞా. 21) అని నిర్వచిస్తే ఈ వ్యాకరణకర్త 'ఆంధ్ర, ద్రావిడ, కర్ణాటక, మహారాష్ట్ర, ఘూర్జరాలనే ద్రావిడభాషా పంచకంనుండి ఏర్పడ్డ భాష' అని నిర్వచించినాడు.[1] 'అలక్షణం చ' (సంజ్ఞా. 33) అనే సూత్రంలో లక్షణ విరుద్ధమైన భాష గ్రామ్యమని నిర్వచిస్తూనే ద్రావిడ పంచకేతర దేశజాలైన పదాలను-అంటే అన్యదేశ్యాలను కూడా గ్రామ్యాలుగా పేర్కొన్నాడు. వీటికి దేఖో, జావు, ఇదరావు, డాల్, లాఠీ, పూఛా, మారు, ఘరు, పత్తరు, బొమ్మన్ మొదలైన ఉర్దూ పదాలు; యూ కమ్, సిడౌన్ అనే ఆంగ్ల పదాలు ఉదాహరణలుగా చూపబడ్డాయి. తద్భవాలు, ఏకదేశ తద్భవాలు అని తద్భవాల్లో రెండు భేదాలు చెప్పబడ్డాయి. పూర్తిగా వికృతిని పొందిన శబ్దాలు తద్భవాలు.[2] ఏకదేశంలో మాత్రమే వికృతిని పొందిన శబ్దాలు ఏకదేశ తద్భవాలు.[3] వెన్నుడు, జూదము, గొనము మొదలైన శబ్దాలు తద్భవాలకు; జడ, ద్రచ్చము మొదలైనవి ఏకదేశతద్భవాలకు ఉదాహరణలు. ఏకదేశతద్భవ విభాగం ఇందులో కొత్తగా కనిపించే అంశం.

---

1. దేశ్యమశేషతః (సంజ్ఞా 31)
2. సమస్తవికృతం తజ్జమ్ (సంజ్ఞా 29)
3. ఏకదేశతజ్జా జటాదయః (సంజ్ఞా 30)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సంధిపరిచ్ఛేదం :- ఆం.శ.చిం; బా.వ్యా. మొదలైనవాటిలో ప్రథమ మీది చకారపకారాలకు క్రమంగా సకారవకారాలు ఆదేశాలుగా విధింపబడ్డాయి. కాని ఈ వ్యాకరణంలో ప్రథమ మీది చకారంతో పాటు జకారానికి, పకారంతో పాటు బకారానికి క్రమంగా సకారవకారాలు విధింపబడ్డాయి[1]. ఉదా :- శివుడు + జింకధరించె=శివుడు సింక ధరించె; కృష్ణుడు + బల్లిదుడు=కృష్ణుడు వల్లిదుడు. ఆంధ్ర కౌముదిలో ఈ నియమానికి కృష్ణుడు వాలుడు (కృష్ణుడు + బాలుడు) అనే రూపం ఉదాహరింపబడింది. (సూ. 90). వీటికి కావ్య ప్రయోగాలు ఉన్నాయో పరిశీలించాలి.

సమాసంలో చేత, తోడ, వలనలకు మూడింటికి మాత్రమే బా. వ్యా. ఇత్వాన్ని విధించింది. (సంధి. 43) ఈ వ్యాకరణంలో వీటితోపాటు 'లోపల' శబ్దానికి కూడా ఇత్వం విధింపబడింది. (సంధి 62) అంతేకాక బా. వ్యా. ఈ ఇత్వాన్ని నిత్యంగా విధిస్తే ఈ వ్యాకరణం వైకల్పికమని నిర్దేశిస్తుంది. అందువల్ల నీలోపలి దేవుడు - నీలోపల దేవుడు, నీచేతి పూవులు - నీచేత పూవులు; నీవలని కరుణ - నీవలన కరుణ ఇత్యాదిగా రెండు రూపాలూ ఏర్పడవచ్చు.

చిగురు + కయిదువు మొదలైనచోట్ల చింతామణి, వికృతి వివేకం, బాల వ్యాకరణం మొదలైన వ్యాకరణాలన్నీ నుమాగమాన్ని నిత్యంగా విధించినాయి. కాని ఈ వ్యాకరణం ఈ నుమాగమాన్ని వైకల్పికంగా విధిస్తూ చిగురుంగయిదువు మొ॥ నుమాగమ రూపాలతోపాటు చిగురుకయిదువు ఇత్యాది నుగాగమరహిత రూపాలను కూడా సాధించడం విలక్షణంగా కనిపిస్తుంది.

బాలవ్యాకరణాదుల్లో ఔపవిభక్తికాల ప్రసక్తి ఆచ్ఛికపరిచ్ఛేదంలోనే కానవస్తుంది. కాని లక్ష్మీనృసింహకవి వీటిని సంధిప్రకరణంలో వివరించడం గమనింపదగ్గ అంశం. సంధి రెండురకాలుగా ఉంటుంది. ఒకటి అంతరంగసంధి. రెండవది బహిరంగ సంధి. ఒక శబ్దం ఏర్పడేప్పుడు ప్రకృతి-ప్రత్యయాలకు జరిగే సంధి అంతరంగసంధి. (**Internal Sandhi**) ఉదా:- ఇల్లు + కు = ఇంటికి; చేయి + లు = చేతులు మొ॥ ఒక శబ్దం ఏర్పడ్డతరువాత

---

1. 'సశ్చజయోః' (సంధి 50) 'వః పబయోరాదేః (సంధి 49)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దానికి మరో శబ్దాన్ని చేర్చినపుడు జరిగే సంధి బహిరంగసంధి. (External Sandhi) ఉదా:- రాముడు + అతడు = రాముడతడు, పేద + ఆలు = పేదరాలు మొ॥ ఇల్లు అనే శబ్దానికి షష్ఠీ విభక్తిప్రత్యయం చేరినప్పుడు 'ంటి' అనే ఔపవిభక్తికం వచ్చి 'ఇంటికి' అనే రూపం ఏర్పడుతుంది. ప్రకృతి ప్రత్యయ యోగంలో వచ్చిన సంధి కావడంవల్ల ఇది అంతరంగ సంధి. కనుక ఔపవిభక్తిక రూపాలను సంధి ప్రకరణంలో పేర్కొనడం ఉచితమనే భావించవచ్చు.

శబ్దపరిచ్ఛేదం :- ఈ ప్రకరణంలో అజంత, హలంత, సర్వనామాలను వివరించే అవాంతర ప్రకరణాలు ఉన్నాయి. అజంత ప్రకరణంలో తత్సమ శబ్దాల వివరణమే ఎక్కువగా ఉంది. అల్లుడు, మాను మొదలైన కొన్ని అచ్చిక శబ్దాల ప్రక్రియ కొంత ఇందులో చోటుచేసుకుంది.

చిన్నయసూరి భారతభాషనే దృష్టిలో పెట్టుకొని బాలవ్యాకరణాన్ని రచించినా ఎందుకో భారతంలో బహుళంగా కనబడే మెయి, కోలెన్ మొదలైన వాటిని విభక్తి ప్రత్యయాలుగా పేర్కొనలేదు. ఈ వ్యాకరణంలో, బాల వ్యాకరణంలో పేర్కొనబడని కొన్ని విభక్తి ప్రత్యయాలు - కొత్తవి - పేర్కొబడ్డాయి. అవి ఇవి.

తృతీయావిభక్తి : మై,[1] అరు, అరుత, పొంటె[2].
పంచమీ విభక్తి : పారుడి, నుంచి, గుండా, వల్ల, వంక[3].

వీటిలో అరు, అరుత, పొంటె అనేవి సహార్థంలో వచ్చే తృతీయావిభక్తి ప్రత్యయాలు. ప్రౌఢవ్యాకర్త 'పొంటె' ను విభక్తి ప్రత్యయంగా పేర్కొన్నా అది చతుర్థీ విభక్తి ప్రత్యయమే కాని తృతీయా విభక్తి ప్రత్యయం కాదు. 'పారుడి' అనేది 'వలన' అనే అర్థంలో వచ్చే పంచమీ విభక్తి ప్రత్యయం. ఈ ప్రత్యయాలకు దిగువ కావ్యప్రయోగాలు ఉదాహరింపబడ్డాయి.

---

1. చేత, మై తృతీయాయాః (శబ్ద. 5)
2. అరు, తోడ, పొంటె సహార్థే టాసః (శబ్ద. 6)
3. పారుడిశ్చ (శబ్ద. 13)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దవసీమన్ విహరింపు రాము నరు సీతాదేవి సౌమిత్రు లు
ద్దవిడిన్ బోవఁగ (శతకంఠరామాయణం)
ధర్మరాజు మఖ మరుతఁ జనిరి రమ్యాంబునకున్ (అథర్వణభారతం)
ఇనవంశరాజపుడు సొం
పున విశ్వామిత్ర మౌని పొంట (రామచంద్రాభ్యుదయం)
నేనిదిగో మత్కులోద్భవుఁడైన జముని
పట్టి పొరుడి శాపంబు వాసితింక (అథర్వణభారతం)

'పొంటి' అనే ప్రత్యయానికి తెలంగాణంలో వ్యవహారం ఉంది. ఉదా॥ పొలంపొంటి, దేశాలపొంటి మొ॥ దీని రూపాంతరమైన 'పొంట' అనేది కూడా వాడుకలో ఉంది. పొంటి, పొంట అనే రెండూ 'పొంటె' రూపాంతరాలే.

'వల్ల' అనేది 'వలన' నుండి ఏర్పడ్డ రూపం. చిన్నయసూరి దీన్ని చెప్పక పోయినా ఆయన నీతిచంద్రికలో దీనికి ప్రయోగం కనిపిస్తుంది. లోభంబువల్ల (పుట 8) మాటలవల్ల (పుట. 9)

దీర్ఘపూర్వలోపధమైన అదంతప్రాతిపదికమీది బహువచనలకారానికి రేఫాదేశాన్ని బాలవ్యాకరణం (తత్సమ. 38) నిత్యంగా విధిస్తే ఈ వ్యాకరణం దాన్ని వికల్పంగా విధిస్తుఁది.[1] కనుక భూపాలురు, భూపాలులు మొ॥ రెండు రూపాలూ ఈ వ్యాకర్తకు సమ్మతాలే. అంతేకాదు 'ఇ సర్వనామ్నో ఽస్య గురోః' (పుట 60) అనే సూత్రంచేత గురువుమతంలో (ఈ గురువెవ్వరో తెలియదు) హ్రస్వపూర్వమైన లోపధంమీది బహువచనలకారానికి కూడా రేఫాదేశం విధింప బడింది. ఉదా :- ప్రబలురు, రఘుకులురు, ఖలురు, మహాబలురు. 'ప్రబలురు' అన్నపదానికి అథర్వణభారతంలోని కింది పద్యం ఉదాహరణంగా చూపబడింది.

అరయఁగ వారెల్లరు ప్రబ
లురు గావున వారితో విరోధము మనకే
ల రవయిడఁగ (పుట 61)

---

1. ద్వ్యాదిలోపధాద్వా లో రః పుంసి (పుట 60).

ii)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పై పద్యంలో 'ప్రబలురు' అనేది నిర్ధారకప్రయోగం. చింతామణి 'లాంతాత్తు రురౌ తయోః క్రమేణ స్తః' (అజంత 15) అనే కారికలో లోపధం దీర్ఘపూర్వకం కావాలని చెప్పకపోయినా అహోబలపతి ఈ నియమానికి ఇచ్చిన బాలురు, సుశీలురు అనే ప్రయోగాలవల్ల ఈ లోపధం దీర్ఘపూర్వకం కావాలన్న నియమం వ్యక్తమౌతుంది. అందువల్ల 'ప్రబలురు' ఇత్యాది రూపాలు విలక్షణంగానే భావించవచ్చు.

సంస్కృతంలో సఖిశబ్దం ఇకారాంతపుంలింగం. 'హరి' ఇత్యాది ఇకారాంత శబ్దాలమాదిరిగా దీనికి ప్రథమైకవచనంలో 'సఖి' అనే తత్సమరూపం ఏర్పడుతుంది. కాని మహాకవుల ప్రయోగాల్లో 'సఖుడు' అనే రూపం కూడా కనిపిస్తుంది. సంస్కృతంలో ప్రథమైకవచనరూపమైన 'సఖా' అనే రూపాన్ని ప్రాతిపదికగా గ్రహిస్తే 'సఖుడు' అనే రూపం ఏర్పడవచ్చు. కాని బాల వ్యాకరణాదుల్లో ఈ విషయం చెప్పబడలేదు. కాని మండ లక్ష్మీనృసింహకవి ఈ వ్యాకరణంలో 'పుమర్థే సఖ్యుశ్చ' (పుట 61) అనే సూత్రంచే సఖిశబ్దంలోని ఇకారానికి అకారాదేశాన్ని వికల్పంగా విధించి, సఖి, సఖుడు అనే రెండు రూపాలనూ సాధించినాడు. ఇలాగే పథి, మథి శబ్దాల్లో చివరి ఇకారానికి కూడా పథము, మథము అనే రూపాలను కూడా సాధించినాడు. ఇకారాంతాలైన సఖి, పథి శబ్దాలనుండి ఏర్పడ్డ సఖుడు, పథము అనే రూపాలను శబ్దరత్నాకరకారుడు అకారాంతశబ్దాలుగా పేర్కొనడం చింత్యం. సఖి, పథి మొ॥ శబ్దాలు సమాసంలో ఉత్తరపదాలుగా ఉన్నప్పుడు సమాసాంతంగా టచ్ప్రత్యయం వచ్చి ప్రియసఖ, దక్షిణాపథ ఇత్యాది అకారాంత రూపాలు ఏర్పడడానికి అవకాశం ఉన్నా వ్యస్తంగా ఉన్నప్పుడుకూడా సఖి, పథి శబ్దాలపై అకారాదేశం విధింపబడడం విశేషంగా భావించవచ్చు. ఐతే అజంతమైన సఖి శబ్ద ప్రక్రియను ఈ వ్యాకర్త హలంతపరిచ్ఛేదంలో చెప్పడం ఎందువల్లో!

బహువచనం పరంగా ఉన్నప్పుడు చేను, మీనుశబ్దాల నువర్ణానికి బాల వ్యాకరణం నిత్యంగా లోపాన్ని విధిస్తే ఈ వ్యాకరణంలో ఈ లోపం వైకల్పిక

---

1. పథి మథ్యాదేర్వాఽదితః (పుట. 25).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మని చెప్పబడింది.[1] ఈ వ్యాకరణానుసారం మీలు, చేలు, పేలు రూపాలతో పాటు మీనులు, చేనులు, పేనులు అనే రూపాలు కూడా సాధువులేనన్నమాట. ఇలాగే మాను మొ॥ శబ్దాల్లోని నువర్ణానికి కుజాదేశం బాలవ్యాకరణం నిత్యంగా విధిస్తే ఈ వ్యాకరణం వైకల్పికమని తెలుపుతుంది.[2]

అల్లు, మనుము, కొడుకు, తమ్మ - ఈ నాల్గు పదాలను ఈ వ్యాకర్త అల్లాదిగణంగా పేర్కొని 'మహదుద్వదల్లాదేః' (పుట 53) అనే సూత్రంచేత వీటికి ఉకారాంత మహద్వాచకాలమాదిరిగా వ్యాకరణకార్యాలు జరుగుతాయని చెప్పి అల్లు-అల్లుడు-అల్లువు; మనుము-మనుముడు-మనుముషు; కొడుకు-కొడుకుడు-కొడుకువు; తమ్మ - తమ్మడు - తమ్మవు అనే రూపాలను ఉదాహరించినాడు. కొడుకుడు అనే శబ్దానికి బడబాగ్నిభట్టారకుని అనిరుద్ధ విజయంలోనిదిగా ఈ కింది ప్రయోగం ఉదాహరణంగా చూపబడింది.

'కొడుకుడు వెలువడవలెనని కుతుకముతోడన్' (పుట 53)

మహాభారతంలో 'తమ్మడు' శబ్దానికి 'తమ్మ' అనే ప్రయోగం కనిపిస్తుంది.

'తమ్మ చేసిన దురితంబు తలఁగఁబూని' (అరణ్య. 3. 279)

మనుమడు అనే అర్థంలో ఈ వ్యాకర్త ఉదాహరించిన 'మనుము'శబ్దానికికాక 'మనుమ' అనే శబ్దానికి కావ్యాల్లో ప్రయోగాలు కనిపిస్తున్నాయి.

పరమారాధ్య దేవు
....
మనుమ శిష్యుండ శ్రీమద్గురులింగ
ఘనకరుణాహస్త గర్భసంభవుఁడ (పండితారాధ్యచరిత్ర)
దంతి దానవు మన్మ సంతాన మక్కాన
నంబున మెలఁగు దంతావళములు. (ఉదయనోదయం 3-56)

---

1. మీన్వాదేర్వాలుక్ (పుట 54).
2. వా మాన్వాదేః కుజ్నోః (పుట 58).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తక్కిన పదాలకు కావ్యప్రయోగాలు ఉన్నాయో లేవో స్పష్టంగా చెప్పలేం. సర్వనామశబ్దాల్లో 'నీ' శబ్దానికి మీరు శబ్దంతోపాటు 'నీరు' శబ్దం, 'నేను' శబ్దానికి మేము శబ్దంతోపాటు నేముశబ్దం ప్రథమాబహువచన రూపాలుగా ఈ వ్యాకరణంలో పేర్కొబడ్డాయి (పుట. 64)

తద్ధితప్రకరణం :– బాలవ్యాకర్త తన, ఱిక మొదలైన పందొమ్మిది తద్ధితప్రత్యయాలను మాత్రమే ఆ యా అర్థాల్లో పేర్కొని 'అర్థవిశేషంబుల వర్ణాంతరంబులును మహాత్ప్రయోగంబుల నెఱుంగునది' (తద్ధిత. 28) అనే సూత్రంలో ఆయా అర్థవిశేషాల్లో మహాకవుల ప్రయోగాలనుబట్టి ఇతర తద్ధిత ప్రత్యయాలను గ్రహించవలసిందిగా సూచించినాడు. ఈ విధంగా చిన్నయసూరి సూచించిన తద్ధితప్రత్యయాలు ఎన్నో మనకీ వ్యాకరణంలో కనిపిస్తాయి. లక్ష్మీ నృసింహకవి ఆయా అర్థాల్లో కొత్తగా చెప్పిన తద్ధితప్రత్యయాలను కొన్నింటిని ఉదాహరిస్తాను.

సేపు	కాలార్థం	అంత సేపు మొ॥
దాక	పర్యంతార్థం	అంతదాక మొ॥
గో	ప్రత్యక్షదృశ్యార్థం	అదిగో మొ॥
పుడు	యదాద్యర్థకం	అప్పుడు మొ॥
ందు	త్రలర్థం	అందు, ఇందు మొ॥
అది	సంబంధజాత్యాద్యర్థాలు	బాపనది, సూదరది మొ॥

వతె, వరితె, వరితు, కె, మె, బిడ, తె, మొదలైన వాటిని సంబంధజాత్యా ద్యర్థాల్లో వచ్చే తద్ధిత స్త్రీ ప్రత్యయాలుగా ఈ వ్యాకర్త పేర్కొన్నాడు. (పుట. 27)

కారకప్రకరణం :- కారకనిర్వచనం కానీ, కారక భేదాలుకానీ, ఆయా కారకాల్లో వచ్చే విభక్తి ప్రత్యయాలు కానీ ఈ ప్రకరణంలో చెప్పబడలేదు. శబ్ద పరిచ్ఛేదానికి చెందిన అంశాలు - బహువచన రూపనిష్పత్తి మొదలైనవి - కూడా కొన్ని ఇందులో చోటుచేసుకున్నాయి. ఐనా విభక్తి విధానానికి సంబంధించిన అంశాలు కొన్ని ఇందులో లేకపోలేదు. ఈ ప్రకరణంలో చెప్పబడ్డ ఒక్క విశే షాన్ని మాత్రం తెలియజేస్తాను. సాధారణంగా షష్ఠీ తత్పురుష సమాసంలో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పూర్వపదమూ, ఉత్తరపదమూ అవ్యవహితంగా ఉండాలి. కాని ఈ వ్యాకర్త 'ప్రత్యయవ్యవహితయోశ్చ' (పుట 84) అనే సూత్రంలో షష్ఠీతత్పురుష సమాసంలో పూర్వోత్తరపదాలకు వ్యవహితంగా కూడా ప్రయోగం ఉండవచ్చునని తెలుపుతూ ఈ కింది కావ్యప్రయోగాలను ఉదాహరించినాడు.

i) నరసింహరాయచంద్రుని
 కరమరుదుగఁ గీర్తి వెలసె

ii) రాముని మహిలోన మిగులఁ బ్రబలెఁ గీర్తి

iii) కీర్తి విలసిల్లె విక్రమక్షితివరుని

మొదటి ఉదాహరణంలో 'నరసింహరాయచంద్రుని' శబ్దానికి, రెండవ ఉదాహరణంలో 'రాముని' శబ్దానికి, మూడవఉదాహరణంలో 'విక్రమక్షితివరుని' శబ్దానికి ఆయా వాక్యాల్లోని 'కీర్తి' శబ్దంతో అన్వయం చెప్పుకోవాలి.

బాలవ్యాకర్త విశేషణవిశేష్యాల లింగవిభక్తివచనాలనుగురించి రెండు సూత్రాలను చెప్పినాడు. (కారక. 19, 20) వీటిలో 'స్త్రీసమంబులగు విశేషణంబులయు, మువర్ణకాంత విశేషణంబులయు బహువచనంబున కేకవచనంబు బహుళంబుగా నగు' (కారక. 20) అనే సూత్రంచే విశేష్యం బహువచనంలో ఉన్నపుడు దాని బహువచన విశేషణానికి ఏకవచనం బహుళంగా విధింపబడింది. ఉదా:- మాటలు పెక్కేల, మాటలు పెక్కులేల; కులిశధారలుత్కంఠితంబయ్యె, కులిశధారలుత్కంఠితంబులయ్యె. కాని ఏకవచనరూపం విశేష్యంగా ఉన్నపుడు ఏకవచనంలోనే ఉండవలసిన తద్విశేషణం బహువచనంలోకూడా ఉండవచ్చునని ఈ వ్యాకరణంలోని 'అన్యోన్యమేకబహుత్వే' (పుట. 90) అనే సూత్రం చెపుతుంది. ఉదా:- నీ కీర్తి విఖ్యాతులయ్యె, నీ పేరు ప్రఖ్యాతులయ్యె, నీ చరిత్రము సుప్రసిద్ధములు, నీ గుణములు విస్తారమయ్యె, నీ మాటలు ఘనమయ్యె.

సమాసప్రకరణం :- బాలవ్యాకర్త తత్పురుష, బహువ్రీహి, ద్వంద్వాలను మూడింటినే ప్రధానసమాసాలుగా తెలిపి కర్మధారయాదులను వీటి అవాంతర భేదాలుగా పేర్కొన్నాడు. ఇది పాణినీయంలో ఉన్న పద్ధతి. కాని చింతామణికర్త వేరుగా ఎనిమిదిసమాసాలను పేర్కొన్నాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'ద్విగుకర్మధారయౌ తత్పురుషద్వంద్వౌ బహువ్రీహిః
అన్యే చ కేచిదుపమానోత్తరపదలోప రూపకాఖ్యాద్యాః' (హలంత 43)

లక్ష్మీనృసింహకవి ఈ వ్యాకరణంలో సరిగ్గా ఇదేవరుసలో ఎనిమిది సమాసాలను పేర్కొన్నాడు. 'ద్విగుకర్మధారయ తత్పురుషద్వంద్వబహువ్రీహ్యుపమానోత్తరపదలోపరూపకాః (సమాస. 3 సూ.)

కర్మధారయంలో గుణవాచకాలైన నల్లాదులకు బాలవ్యాకర్త నిగాగమాన్ని మాత్రమే విధించి 'నల్లనికలువ' ఇత్యాదిరూపాలను సాధించినాడు. ఈ వ్యాకర్త జనవ్యవహారంలోని భాషనుకూడా ప్రమాణంగా భావించడంవల్ల 'నల్లటికలువ' ఇత్యాదిరూపాలను కూడా వ్యాకరించినాడు.[1] ఐతే వీటిలోని ఆగమాలను అని, అటి అని పేర్కొన్నాడు.

తద్భవప్రకరణం :- తెలుగులో తద్భవపదాల సంఖ్య అపరిమితంగా ఉన్నా తద్భవపదరూపనిష్పత్తిని వివరంగా చెప్పే తెలుగువ్యాకరణాల సంఖ్య చాలా పరిమితమనే చెప్పాలి. తెలుగువ్యాకర్తల్లో తద్భవపదాల మాతృకల విషయంలో రెండు మతాలు కనిపిస్తున్నాయి. కేతన, విన్నకోట పెద్దన, కూచిమంచి తిమ్మకవి మొదలైనవారు తద్భవాలకు మాతృకగా సంస్కృతాన్ని మాత్రమే పేర్కొని సమీపమాతృకలైన ప్రాకృతాలను పూర్తిగా విస్మరించినారు. చింతామణి కర్త, బాలసరస్వతి, చిన్నయసూరి మొదలైనవారు ప్రాకృతాన్ని కూడా సమీపమాతృకగా పేర్కొన్నారు. మంచెళ్ళ వాసుదేవకవి తన వైకృతచంద్రికలో షడ్విధప్రాకృతభవాలను, సంస్కృతభవాలను ఎంతో వివరంగా నిరూపించి శాస్త్రీయదృష్టిని ప్రకటించినాడని చెప్పవచ్చు. మంద లక్ష్మీనృసింహకవి ఈ వ్యాకరణంలో కేతన, విన్నకోట పెద్దన మొదలైనవారివలె తద్భవాలకు సంస్కృతాన్ని మాత్రమే మాతృకగా భావించి తద్భవపదనిష్పత్తిని వివరించినాడు. తద్భవపదాలు ఏర్పడేప్పుడు కలిగే వర్ణలోప, వర్ణాగమ, వర్ణవ్యత్యయాదులైన ధ్వనిపరిణామాలను వివరించినాడు. కవిపండితులు దేశ్యాలుగా భావిస్తున్న ఎన్నో తెలుగుపదాలను మంచెళ్ళ వాసుదేవకవి ప్రాకృతభవాలుగానో, సంస్కృత

1. అన్యటి గుణానామ్ (పుట 94).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భవాలుగానో నిరూపించినట్లే లక్ష్మీనృసింహకవికూడా శబ్దరత్నాకరాదులు దేశ్యాలుగా పేర్కొన్న ఎన్నో తెలుగుశబ్దాలను సంస్కృతభవాలుగా నిరూపించి నాడు. కొన్నింటిని దిగువ ఉదాహరిస్తాను.

సంస్కృతం	తెలుగు
ఘాత	గాయం
శిశిర	చలి
రజక	చాకల
వ్రీహి	బియ్యం
భేక	కప్ప
సికతా	ఇసుక
మూల్యం	వెల
ధవళ	తెలుపు
కుల్యా	కాలువ
కఠిన	గట్టి
మోదక	కుడుము
కపర్దక	గవ్వ
సరీసృప	చిలువ
పోత్రీ	పంది
శబ్దః	చప్పుడు
గర్వ	క్రొవ్వు
శీఘ్ర	క్రచ్చఱ
వృత్త	బటువు
వృంత	తొడిమ
దవీయ	దవ్వు
పథ్యా	త్రోవ
శ్మశ్రు	మీసం
తుచ్ఛ	తొత్తు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వజ్ఝలవారు కూడా, తద్భవశబ్దాలు కొన్ని ప్రమాదవశాత్తు దేశ్యశబ్దాలుగా శబ్దరత్నాకరాది కోశాల్లో ఉదాహరింపబడినట్లుగా తెలుపుతూ ఈ కింది ఉదాహరణలను బాలవ్యాకరణోద్యోతం (పుట 30)లో చూపినారు.

సంస్కృతం	ప్రాకృతం	తద్భవం
వింశతి	వీసా	వీసము
శబర	సవరో	సవర
శాప	సావో	చావు
మహాన్	మహో	మగ
శీర్షకం	సీసఅం	సీసము
షోడశ	సోలస	సోల
జ్ఞానం	ణాణం	నాణెము

పై పదాలను పరిశీలించినప్పుడు తద్భవదేశ్య పదాల నిర్ణయంలో సంస్కృత ప్రాకృత భాషాపద పరిశీలనం ఎంత అవసరమో బోధపడుతుంది. ద్రావిడభాషా పదాల తులనాత్మక అధ్యయనానికి కరదీపిక అనదగ్గ **Dravidian Etymological Dictionary** మాదిరిగా సంస్కృత ప్రాకృతాంధ్ర భాషా పదాల తులనాత్మక అధ్యయనానికి వీలుగా ఈ మూడు భాషల సరూప పదాలను తెలిపే నిఘంటువు నొకదానిని రూపొందించవలసిన అవసరం ఉంది. అది రూపొందినప్పుడు తెలుగుపదాలకు సంస్కృత ప్రాకృత పదాలతో ఉన్న సంబంధాన్ని తెలుసుకోవడంలో సౌలభ్యం ఏర్పడుతుందనడంలో సందేహం లేదు. సంస్కృత ప్రాకృతాలతో తెలుగు భాషకున్న సంబంధాన్ని అధ్యయనం చేసినప్పుడే తెలుగుభాషాతత్త్వం సమగ్రంగా అవగాహన కావడానికి వీలౌతుంది.

మండ లక్ష్మీనృసింహకవి ఈ వ్యాకరణంలో తద్భవాలకు సమీప మాతృకయైన ప్రాకృత విషయాన్ని పట్టించుకోలేదు. కేవలం సంస్కృతాన్నే మాతృకగా గ్రహించి సంస్కృత భవాల స్వరూపాన్ని వివరించినాడు. ఇందులో చూపబడ్డ ఈ కింది కొన్ని సంస్కృతభవాలు మనకు వింతగా కనిపిస్తాయి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సంస్కృతం	సంస్కృతభవం
మంత్రః	మంతరము
భద్రః	బద్దరము
రుద్రః	రుద్దురుడు
మార్గః	మారగము
వ్రీడ	విరీడ
ప్రేమ	పిరేమ
గ్లాని	గిలాని
కవి	కయి
మ్లాని	మిలాని
శక్తి	శకితి/శకుతి
భార్య	బారియ
స్నానము	సినానము
రావణుడు	రావలుడు
జన్మము	జల్మము
మన్మథుడు	మల్మథుడు
వ్యత్యస్తః	వెత్తెస్తము
చ్యవనః	చెవనుడు
వ్యయః	వెయము
వ్యాసః	వేసుడు
స్వల్పః	సొప్పము
న్యాయః	నేయము
త్యాగః	తేగము

ఇట్టి తద్భవ రూపాలు ఇంకెన్నో ఇందులో చూపబడ్డాయి. వీటన్నిటికీ మనకు కావ్య ప్రయోగాలు దొరకకపోవచ్చు. కాని జనుల వ్యవహారంలో ఈ రూపాలు ఉండడంవల్లనేమో వ్యాకర్త వీటిని వ్యాకరించి చూపినాడు. దీనినిబట్టి జన వ్యవహారంలోని భాషకు ఈ వ్యాకర్త ఇచ్చిన ప్రాధాన్యాన్ని మనం గమ-

iii)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నించవచ్చు. నన్నయ, తిక్కన 'శల్యుడు' అన్న సంస్కృత పదానికి 'సెల్లుడు'[1] అనే తద్భవరూపాన్ని ప్రయోగించడం, ఆనాటి జన వ్యవహారంలో ఆ పదానికున్న ప్రచారాన్ని తెలియజేస్తుంది. వ్యవహారంలో ఉన్న ప్రతి పదం గ్రంథస్థమై ఉండాలన్న నియమమూ లేదు. గ్రంథస్థం కానంతమాత్రాన అట్టి పదాలు ప్రామాణికం కావని భావించడానికీ వీల్లేదు. పైన పేర్కొన్న తద్భవ పదాలు జనవ్యవహారంలో తప్పక ఉండిఉంటాయని భావించవచ్చు.

ఈ వ్యాకర్త కావ్యప్రయోగాలకే కాక జన వ్యవహారంలో ఉన్న ప్రయోగాలకు కూడా సాధుత్వం అంగీకరించడంలో ఉదారదృష్టిని అవలంబించి నాడని చెప్పవచ్చు. కొన్ని ఉదాహరణలు :

i 'వస్య తాలవ్యస్య చ' (పుట. 23) అనే సూత్రంలో తాలవ్యాచ్చుతో కూడిన దేశ్యనామాదివకారానికి లోపం వికల్పంగా వస్తుందని చెప్పబడింది. ఉదా:- విత్తులు-ఇత్తులు; విడెము-ఇడెము; వేటు-ఏటు; వెట్టి-ఎట్టి; సుకవి మనో రంజనకర్త కూడా ఈ విధమైన వకార లోపాన్ని అంగీకరించినాడు.

ఎడలుట యనఁగను వెడలుట యన నెల్ల
వెల్ల యనంగను వెన్ను వెన్ను
పీయము నీయము వ్రేసె నేసెననంగ
వేచుటనంగను నేచుటనఁగ
వేర్పాటనఁగ మఱి యేర్పాటనఁగ (5-329)

ii. ప్రాచీన వ్యాకర్తలు వాడు-వీడు శబ్దాలకు 'వాఁడ్లు-వీఁడ్లు' అనే బహువచన రూపాలను అంగీకరించలేదు. కాని మండ లక్ష్మీనరసింహ కవి ఈ వ్యాకరణంలో ఈ విధమైన రూపాలను అంగీకరించినాడు. ఉదా:- వాఁడ్లు చెలికాఁడ్లు, మాలవాండ్లు, రంగండ్లు, తిప్పండ్లు, బ్రహ్మచారిగాండ్లు మొ॥ (పుట. 67, 68) చెల్లెండ్లు, కోడండ్లు, కూతుండ్లు, మరదండ్లు మొ॥ (పుట. 84)

1. సెల్లుడట్లు నేలఁ ద్రెళ్ళి చెచ్చెర లేచి (భారతం 1-7-204)
ధర్మజుడు సెల్లుని రూపడగించి (శల్య. 1-250)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

iii 'మధ్యయోఽదేతౌ' (పుట. 79) అనే సూత్రంలో శబ్దమధ్యగత మైన యకారం అకారసహితంగానూ, ఎకారసహితంగానూ ఉంటుందని పేర్కొని. నెయ్యము - నెయ్యెము; ఒయ్యన - ఒయ్యెన; బియ్యము-బియ్యెము; కయ్యము-కయ్యెము; చయ్యన - చయ్యెన అనే రూపాలను ఉదాహరించినాడు. 'వాడు కయ్యెం పెట్టుకున్నాడు' ఇత్యాది ప్రయోగాల్లో పదమధ్యగత యకారాన్ని ఎత్వసహితంగా వాడడం మన వ్యవహారంలో ఉన్నదే కదా!

iv. ఒకడు, ఒకటి, ఒకతె అనే శబ్దాల్లో కకారానికి గకారోచ్చారణం నేటి వ్యవహారంలో వినిపిస్తుంది. లక్ష్మీ నృసింహకవి తన వ్యాకరణంలో 'గః కః' (అసంయుక్తస్య అనాదౌ స్థితస్య కస్య గః స్యాత్ పుట 97) అనే సూత్రం చేత పై శబ్దాల్లోని కకారానికి గకారాదేశం విధించి ఒగడు, ఒగటి, ఒగతె అనే వ్యావహారిక రూపాలకు సాధుత్వాన్ని సాధించడమే కాక 'ఒగతె' అనే రూపానికి ఈ కింది కావ్య ప్రయోగాన్ని ఉదాహరణంగా చూపినాడు.

ఒగతెకు జగములు వణికెడు
నగణితముగ నిద్దరైన నంబుధులింకున్

ఇందులోని గకారం ప్రాసఘటితం కావడం వల్ల ఈ ప్రయోగం నిర్ధారకం.

పై ఉదాహరణలను పరిశీలిస్తే లక్ష్మీనృసింహకవికి ఆధునిక వ్యావహారిక రూపాలపై ఎంత ప్రామాణికబుద్ధి ఉన్నదో మనకు అర్థమౌతుంది.

ఈ గ్రంథంలో సంకలితంచేసిన పరిభాషా, సంజ్ఞా, సంధి, శబ్ద, తద్ధిత, కారక, సమాస, తద్భవప్రకరణాలను గూర్చి మాత్రమే పైన వివరింపబడింది. ఇందులో సంకలితం కాని దేశ్యక్రియా, అవ్యయ, తిఙ్ప్రక్రియా, కృదంత, ధాతు ప్రక్రియా ప్రకరణాలకు సంబంధించిన విశేషాలు ఇందులో వివరింపబడలేదు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మరో త్రిలింగశబ్దానుశాసనం

'త్రిలింగ శబ్దానుశాసనం'అనే పేరుతోనే మరో వ్యాకరణంకూడా ఉన్నది.[1] అథర్వణకృతంగా ప్రసిద్ధిచెందిన ఈ వ్యాకరణం ప్రతి మదరాసు ప్రాచ్యలిఖిత పుస్తక భాండాగారంలో భద్రపరుపబడి ఉంది. ఇది పదికాండల్లో విభక్తమై వ్యాకరణాంశాలనన్నింటినీ చర్చించిన సమగ్రమైన స్వతంత్ర ప్రణాళిక గల తెలుగు వ్యాకరణమనీ, డా॥అమరేశం రాజేశ్వరశర్మగారి అభిప్రాయం.[2]

డా॥ గూడపాటి కృష్ణకుమారిగారు 'త్రిలింగ శబ్దానుశాసనకర్త అథర్వణుడు కాదు' అన్న వ్యాసంలో[3] ఈ రెండు గ్రంథాలకు గల సంబంధాన్ని వివరిస్తూ మండ లక్ష్మీనృసింహకవి సూత్ర వృత్త్యాత్మకమైన త్రిలింగ శబ్దానుశాసనానికి అథర్వణుని పేరుతో వ్యవహరింపబడుతున్న త్రిలింగ శబ్దానుశాసనం అనుష్టుప్ శ్లోకరూపమైన సంగ్రహగ్రంథమే అని దిగువ అంశాలను ప్రమాణంగా చూపినారు. సౌలభ్యంకోసం మండవారి గ్రంథాన్ని బృహద్గ్రంథమనీ, అథర్వణునిపేర ప్రసిద్ధమైన గ్రంథాన్ని సంగ్రహగ్రంథమనీ వ్యవహరిద్దాం.

1. మండవారి బృహద్గ్రంథంలోని అంశాలే కొద్దిభేదంతో సంగ్రహ గ్రంథంలోనూ ఉండడం.
2. రెండింటిలోని విషయవిభాగం ఒక్కటిగానే ఉండడం.
3. రెండింటిలోనూ పేర్కొ-బడ్డ ప్రాచీనవ్యాకర్తలు ఒక్కరే కావడం.
4. ఆధునిక వ్యావహారిక రూపాలను పేర్కొనే సూత్రాలు రెండింటిలోనూ ఉండడం మొ॥

మండవారి బృహద్గ్రంథంలోని వృత్తివాక్యాలు సంగ్రహగ్రంథంలో శ్లోక రూపంలో నిబంధింపబడ్డాయని, 'అన్యదేశాగతం గ్రామ్యమ్' (పుట 15) అన్న

---

1. D 1245
2. ఆంధ్రవ్యాకరణవికాసము. 1భా. పుట 216-225
3. ఆంధ్రప్రదేశ్ ఓరియంటల్ కాన్ఫరెన్సు నాల్గవ సమావేశంలో సమర్పింపబడ్డ వ్యాసం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గ్రామ్యపదనిర్వచన వృత్తిలో యూ కమ్, సిడౌన్ అనే ఆంగ్లపదాలను ఉదాహరణంగా ఇవ్వడంవల్ల బృహద్గ్రంథ సూత్రకారుడూ వృత్తికారుడూ ఒక్కరు కారనీ, సంగ్రహగంథకర్తే బృహద్గ్రంథవృత్తికర్త ఐ ఉండాలనీ శ్రీమతి సూర్యకుమారిగారు ఊహించినారు. కాని మండవారి బృహద్వృత్తిలో శబ్దపరిచ్ఛేదంలోని 'నేరదితఃకౌ' (పుట 39) అనే సూత్రవృత్తిలోని 'సోమయాజి ప్రయోగ స్త్వసాధురేవేతి జ్ఞాత్వా మయా వేంగినాటీయేన మండకుల కలశజలధిసుధాకరేణ ... . లక్ష్మీనృసింహవిద్వత్కవీంద్రేణ సోమయాజిప్రయోగః స్పష్టీకృతోఽధునా "—అని మండ లక్ష్మీనృసింహకవి స్వయంగా చెప్పుకోవడంవల్ల బృహద్గ్రంథవృత్తిని ఆయనే రచించినాడని తేలుతుంది. వృత్తిమాత్రం లక్ష్మీనృసింహకృతమై సూత్రాలు అన్యవ్యాకర్తృరచితాలనడానికి ప్రమాణం కానరాదు. గ్రంథారంభంలో, నృసింహకవి స్వయంగా 'కరోమి సారస్వతత్రిలింగ శబ్దానుశాస మ్' (అవతారిక 3 శ్లో) అని త్రిలింగ శబ్దానుశాసనాన్ని తానే రచిస్తున్నట్లుగా చెప్పుకున్నాడు. తాను సూత్రకర్తకాక వృత్తికర్త మాత్రమే ఐనపక్షంలో వృత్తిభాగాన్ని మాత్రమే త్రిలింగశబ్దానుశాసనంగా-అంటే ఒక స్వతంత్ర వ్యాకరణగ్రంథంగా పేర్కొనడం సమంజసంగా తోచదు. అందువల్ల బృహద్గ్రంథ సూత్రకర్తా, వృత్తికర్తా ఒక్కరే అని తేలుతుంది ఐతే మండవారి బృహద్గ్రంథానికీ, అథర్వణుని సంగ్రహగ్రంథానికీ సామ్యాలు ఎన్నో ఉన్నాయి. సూత్రవృత్తులకు సంబంధించినవాటిని కొన్నింటిని దిగువ ఉదాహరిస్తాను.

7928

	బృహద్గ్రంథం	సంగ్రహగ్రంథం
i)	అస్మిన్ త్రిలింగశాస్త్రే కర్తృకర్మాదికం సర్వం పాణినీయసమం స్యాత్	కర్తృకర్మాదికం సర్వం పాణినీయ సమం మతమ్
ii)	అన్యదేశాగతం గ్రామ్యమ్ అలక్షణం చ, అసర్థ్యం చ	అన్య దేశాగతం గ్రామ్యం కావ్యానర్హ మలక్ష్మణమ్
iii)	ఉంచ్యుండి గుండావంకవల్ల వలనాః పంచమ్యాః	ఉంచి గుండా వల్ల వలన వంక యుండీతి పంచమీ
iv)	సేపుః కాలేఽంతాత్	సేపుః కాలస్య సమ్మతః

సంగ్రహగ్రంథం అన్ని విషయాల్లోనూ బృహద్గ్రంథానికి అనుకరణమని చెప్పవచ్చు. ఇది శ్లోకరూపంలో ఉండి వృత్త్యుదాహరణలు లేక స్వరూపంలో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆంధ్ర శబ్దచింతామణిని పోలి ఉన్నది. ఇంకా ఈ గ్రంథం ముద్రణభాగ్యానికి నోచుకోలేదు.

త్రిలింగ శబ్దానుశాసనం - ఆంధ్రకౌముది

త్రిలింగశబ్దానుశాసనకర్తయైన మండ లక్ష్మీనరసింహకవే తన గ్రంథాన్ని సంక్షిప్తపరచి 'ఆంధ్ర కౌముది' అనే పేర లఘువ్యాకరణాన్ని రచించి ఉండవచ్చునని పండితుల అభిప్రాయం. ఈ రెండూ మండవారి పేరనే ఉండడం, రెండింటికీ చాలా సామ్యాలు ఉండడం ఈ అభిప్రాయానికి కారణం. మండవారి త్రిలింగ శబ్దానుశాసనానికి ఆంధ్ర కౌముది సంక్షిప్త గ్రంథంగా కనిపించినా ఇది సిద్ధాంత కౌముదికి మధ్య సిద్ధాంత కౌముది, లఘుసిద్ధాంత కౌముదులవంటి సంక్షిప్త గ్రంథం (Abridged edition) మాత్రం కాదు. మధ్య, లఘుసిద్ధాంత కౌముదుల్లో సిద్ధాంతకౌముదిలోని సూత్రాలతో అనవసరమనుకున్న సూత్రాలను, విషయ చర్చాదులను వదలి సంక్షిప్త పరచడం కనిపిస్తుంది. కాని మార్పులూ, చేర్పులూ ఏవీ కానరావు ఆంధ్ర కౌముదిలో త్రిలింగ శబ్దానుశాసనంలోని సూత్రాలు కొన్ని యథాతథంగానే గ్రహింపబడ్డా కొన్ని కొంత మార్పుతో కనిపిస్తాయి. ప్రతిపాద్యాంశాలలో కూడా రెండింటికీ అక్కడక్కడా కొంత భేదం కనిపిస్తుంది. అందువల్ల ఆంధ్రకౌముది త్రిలింగశబ్దానుశాసనానికి మధ్య లఘుసిద్ధాంతకౌముదులవంటి సంక్షిప్త గ్రంథంగా భావించడానికి వీలేదు.

ఇక ఈ రెండు గ్రంథాలనూ తులనాత్మకంగా పరిశీలిద్దాం. త్రిలింగశబ్దానుశాసనంలో మొత్తం పదమూడు ప్రకరణాలు ఉంటే ఆంధ్ర కౌముదిలో ఎనిమిది ప్రకరణాలు మాత్రమే ఉన్నాయి. త్రిలింగ శబ్దాను శాసనంలోని తద్ధిత, దేశ్యక్రియా, కృదంత, ధాతు ప్రక్రియా ప్రకరణాలు ఆంధ్రకౌముదిలో కానరావు. త్రిలింగశబ్దాను శాసనంలో సంజ్ఞాపరిభాషాప్రకరణాలు విడిగా ఉన్నాయి. ఆంధ్ర కౌముదిలో పరిభాషాప్రకరణంలో సంజ్ఞాప్రకరణంలోని విషయాలు కూడా చేర్చబడ్డాయి. సంజ్ఞాప్రకరణం విడిగా కనబడదు.

త్రిలింగ శబ్దానుశాసనంలోని అనేకసూత్రాలు ఆంధ్రకౌముదిలో యథాతథంగా కనిపిస్తాయి. ఐతే కొన్నిచోట్ల ఒకే విషయాన్ని ప్రతిపాదించేవైనా సూత్రాలు భిన్నంగా కనిపిస్తాయి. ఈ క్రింది సూత్రాలను పరిశీలించండి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

త్రిలింగశబ్దానుశాసనం :

i) "అణ్ దేశ్యస్య" (పుట 34) దేశ్య స్త్రీవాచక శబ్దాంతస్య అణ్ స్యాత్. అణితి ప్రత్యాహారః, అకారేకారోకారాస్త్రయో ఽణః స్యురితి బోద్ధవ్యమ్. లచ్చ-లచ్చి-లచ్చు-, కొండ-కొండి-కొండు; నాగ-నాగి-నాగు మొ॥

ఆంధ్రకౌముది :

"అ ఇ ఉ స్త్రియోంతాః" (సూ. 277) స్త్రీవాచకపదస్య అకారేకారో కోరాస్త్రయో ఽపి అంతావయవాః స్యు; రామ-రామి-రాము; లచ్చ-లచ్చి-లచ్చు; నాగ-నాగి-నాగు మొ॥

త్రిలింగశబ్దానుశాసనం :

ii) "మురతః సోః క్లీబే" (పుట 49) అదంతస్య సోః ముప్రత్యయః స్యాత్ క్లీబే. వనము, ధనము, కులము.

ఆంధ్రకౌముది :

"అమహతః సోర్ముత్" (సూ. 160) అమహత్పదానాం సోః ప్రథమైక వచనస్య ముత్ప్రత్యయః స్యాత్. వనము, ధనము, గుణము.

త్రిలింగశబ్దానుశాసనం :

iii) "న్లోర్మ్వతోర్లుగ్దీః సోమచంద్రస్య" (పుట. 50) మువర్ణకస్య తదాద్యకారస్య చ క్రమాల్లోపదీర్ఘౌ స్తో నలయోః పరయోః సోమచంద్రస్య మతే; వనములు-వనాలు; ధనాలచేత, గుణాలకొఱకు మొ॥

ఆంధ్రకౌముది :

"క్వచిన్మోర్లుగ్విభక్తౌ" (169) మువర్ణకస్య క్వచిల్లోపో విభక్తౌ పరతః స్యాత్; దీర్ఘశ్చాతః (170) పూర్వసూత్రానువృత్త్యా విభక్తౌ పరతః మువర్ణక లోపానంతరం ప్రాతిపదికస్యాకారస్య దీర్ఘః స్యాత్. ప్రాణాలు, ప్రాణా నకు మొ॥

పై ఉదాహరణల్లో రెండువ్యాకరణాల్లోనూ వివరింపబడ్డ అంశం ఒక్కటే ఐనా సూత్రాలు భిన్నంగా ఉన్నాయి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చాలా అంశాల్లో ఈ రెండు వ్యాకరణాలకు సామ్యమే కనిపిస్తున్నా కొన్ని అంశాల్లో వైరుధ్యం కనిపిస్తుంది. కొన్ని ఉదాహరణలను గమనించండి.

i) త్రిలింగ శబ్దాను శాసనంలోని 'ద్యాదిలోపధాద్వా లో రః పుంసి' (పుట 50) అనే సూత్రంచే దీర్ఘపూర్వకలోపధశబ్దంమీది ప్రత్యయలకారానికి రేఫాదేశం వికల్పంగా విధింపబడి భూపాలురు, భూపాలులు అనే రెండు రూపాలూ సాధింపబడ్డాయి. కాని ఆంధ్రకౌముదిలోని 'లాంతస్య రురౌ జశ్శసోః' (సూత్రం 140) అనే సూత్రంచే ప్రత్యయలకారానికి రేఫాదేశం నిత్యంగా విధింపబడింది. అందువల్ల ఈ వ్యాకరణంప్రకారం రేఫాదేశం వచ్చిన భూపాలురు మొదలైన రూపాలే సాధువులు కాని రేఫాదేశం రాని భూపాలులు మొదలైనవి సాధువులు కావు.

ii) దంత్యతాలవ్యచజలను నిర్వచిస్తూ త్రిలింగశబ్దానుశాసనకర్త 'దంత్యశ్చురతాలవ్యే (పుట 6) అనే సూత్రం చెప్పినాడు. తాలవ్యం కాని అచ్చు పరంగా ఉన్నప్పుడు తద్భవదేశ్యాల్లోని చవర్గం దంత్యంగాఉంటుందని, తాలవ్యమైన అచ్చు పరమైతే తాలవ్యమౌతుందని ఈ సూత్రభావం ఆంధ్రకౌముదీకర్త 'ఏత్తాలవ్యః' (సూ. 30) అనే సూత్రంలో తాలవ్యచవర్గం ఎదంతంగా ఉంటుందని పేర్కొని చెక్కిలి, చెయ్యి, చెలిమి అనే ఎకారసహితరూపాలను ఉదాహరించినాడు. ఆంధ్రకౌముది ప్రకారం ఎకారంతో కూడిన చవర్గం మాత్రమే తాలవ్యమనే భావం కలుగుతుంది. మరి ఇకారంతో కూడిన చవర్గంకూడా తాలవ్యమే కదా! కనుక తాలవ్యమైన అచ్చుతో కూడిన చవర్గం తాలవ్యమౌతుంది అనే త్రిలింగ శబ్దానుశాసనకర్త నియమం ఉచితంగా కనిపిస్తుంది. ఈ నియమంప్రకారం ఎకారంతోపాటు ఇకారంతో కూడిన చవర్గంకూడా తాలవ్యం అయ్యే అవకాశం ఉంది.

